
మెదక్ టుడే MEDAK TODAY
సోమవారం, 19 జనవరి 2026

# కర్నాల్ పల్లి శ్రీ రేణుక ఎల్ల మ్మ ఆలయ 26వ వార్షికోత్సవ ఉత్సవాలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**చేగుంట జనవరి 18 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం కర్నాల్ పల్లి శ్రీ రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయ 26వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ ఉత్సవాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి స్థానిక సర్పంచ్ దుర్గా రాములు గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, ఉప సర్పంచ్ శివ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయ పూజారి తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు ప్రతి సంవత్సరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని ప్రతి సంవత్సరం కూడా భక్తుల రద్దీ పెరుగుతుందని అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి, సర్పంచ్ దుర్గా రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, డిష్ రాజు, ఆలీ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు


# కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలి





**అమీన్ పూర్ జనవరి :18(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం మూడు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ప్రారంభమైన జీపు జాత కార్యక్రమం ముగింపు కార్యక్రమం బీరంగూడ లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్మిక రైతు వ్యవసాయ రంగాలలో సంస్కరణలను మరింత వేగవంతం చేసిందని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడులుగా విభజించిందని అన్నారు. ఇది కార్మిక వర్గానికి హాని కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. 2004లో అప్పట్లో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాలంలో వామపక్షాలకు 64 పార్లమెంటు సీట్లు వచ్చాయని. ఆనాడు అధికారం చేపట్టడానికి ఏ పార్టీకి సరైన మెజార్టీ రాకపోవడంతో. యూపీఏ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేందుకు చట్టం తీసుకొచ్చారని అన్నారు. పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతున్నారని అన్నారు. అందులోనే భాగంగా జి రామ్ జి పథకాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని మార్చి జి రాంజీ పేరును తీసుకొచ్చారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన భవిష్యత్తులో ఉపాధి హామీ కూలీలకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా దళారులకు అవకాశం ఇస్తున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతే కేంద్ర ప్రభుత్వం దిగచ్చి ప్రస్తుతానికి ఆ చట్టాల జోలికి వెళ్ళమని ప్రకటించడం రైతు లేక పోరాటానికి నిదర్శనమై అన్నారు. అందుకోసం కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. దేశంలో 40 కోట్ల మంది కార్మిక వర్గం ఉన్నారని, రైతాంగం పెద్ద ఎత్తున 30 కోట్ల మంది ఉన్నారని గుర్తు చేశారు. సంపద మాత్రం దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయని అన్నారు. ఆదాని అంబానీలకు రాయితీలు కల్పిస్తున్నారని, కూలీలకు కార్మిక వర్గానికి మొండిచేయి చూపిస్తున్నారని అన్నారు. అందులోనే భాగంగా కార్మిక వర్గాన్ని రైతులను కూలీలను చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, పి పాండురంగారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జార్జ్, బి జయరాం, నరసింహారెడ్డి, బి అర్జున్ బి. వీరస్వామి, వెంకట్రాంరెడ్డి, వెంకటన్న,మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత ,లలిత, సంతోష శ్రీ, శ్రీనివాస్, సత్తిబాబు, ఎం శ్రీనివాసులు,

# శ్రీ రేణుక ఎల్లమ్మ సన్నిధిలో చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్





**చేగుంట జనవరి 18 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం కరణం పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 26వ సంవత్సరం ఉత్సవాలలో భాగంగా స్థానిక సర్పంచ్ దుర్గా రాములు గౌడ్ గుడి చైర్మన్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకున్న చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ వారు మాట్లాడుతూ కర్నూల్ పల్లి అంటేనే ఎల్లమ్మ తల్లి గుర్తుకు వస్తుంది.ఆ తల్లి దయ గ్రామ ప్రజల మీద చేగుంట మండల ప్రజల మీద అందరి మీద దయ ఉండాలి అందరిని సుఖసంతోషాలతో ఉంచాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రజలకు ప్రవీణ్ కుమార్ తో పాటు ఉపసర్పంచ్ బాలశివ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగ్యరాజ్. ఆకుల మల్లేశం మీడియామిత్రులు,కర్నాల్ పల్లి గ్రామ ప్రజలు యాదిరెడ్డి ప్రవీణ్ గౌడ్ , పాల్గొనడం జరిగినది

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**చేగుంట జనవరి 18 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్ లను లబ్ధిదారులు లూనావత్ మోర్య, గుల్ల లక్ష్మి లకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి అందజేశారు. వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాలిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి తో పాటు జిల్లా రైతు కమిటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, మహమ్మద్ అలీ,డిష్ రాజు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చేగుంటలోని 14 వ వార్డులో రోడ్లకు మరమ్మత్తులతో ప్రజల సంతోషం





**చేగుంట జనవరి 18 మెదక్ టుడే న్యూస్** చేగుంట పట్టణంలోని 14 వ వార్డులో మండల ఆఫీస్ వైపు రోడ్డు బాగాలేక రవాణా సౌకర్యానికె కాకుండా ఏదైనా ఎమర్జెన్స్ అవసరాలు వచ్చిన సరిఅయిన రోడ్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ వార్డు మెంబర్ దృష్టికి వార్డు ప్రజలు తీసుకెళ్లడంతో స్పందించి రోడ్డును మొరంతో బాగుచేయడం జరిగింది. దీనితో ఎన్నో రోజుల నుండి రోడ్డు బాగాలేక ఇబ్బందులు పడిన కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డు సభ్యుడు ఆకుల సుఖేందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్,శివ,యాదగిరి,సురేందర్, లక్ష్మణ్,కిషన్,శ్రీశైలం,రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# తపస్ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యునిగా చల్లా లక్ష్మణ్



**చేగుంట జనవరి18 మెదక్ టుడే న్యూస్** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహ సమావేశం ఆదివారం నాడు కేశవ మెమోరియల్ పాఠశాల నారాయణగూడ లో జరిగింది. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యునిగా చల్లా లక్ష్మణ్ నియామకం అయినట్లుగా తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దు , మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు వెంకటేశం , తంగేళ్లపల్లి కృష్ణమూర్తి మరియు చేగుంట మండల శాఖ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.. నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్.

**అమీన్ పూర్ జనవరి : 18(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**





తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి వేడుకలు పటాన్?చెరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరంగూడ మండే మార్కెట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శనీయమని, రాజకీయాల్లో ఆయన చూపిన బాట చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు వారి గుండెల్లో అన్నగారు ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నగారికి నివాళులు అర్పించారు.

